క్లుప్తంగా

చేనేత రంగాన్ని ఆదుకుంటాం

మదనపల్లె రూరల్ : చేనేత రంగాన్ని ఆదుకుంటామని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా అన్నారు. 11వ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా జిల్లా చేనేతశాఖ ఆధ్వర్యంలో మదనపల్లెలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. చేనేత నడక కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్యాలయం నుంచి సబ్ కలెక్టరేట్ వరకు జరిగే ర్యాలీని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా జెండా ఊపి ప్రారంభించారు. అలాగే సబ్ కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన చేనేత వస్త్ర ప్రదర్శనశాలను జిల్లా చేనేత, జౌళిశాఖ అధికారి ఆర్.పవన్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులను సన్మానించారు. కార్యక్రమంలో చేనేత నాయకులు మోడెం సిద్ధప్ప, ఆర్.నీలకంఠ, రాటకొండ శ్రీనివాసులునాయుడు, నాగరాజ, బాలమాలిశేఖర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

కలికిరి(వాల్మీకిపురం) : వాల్మీకిపురం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో శ్రీ షిర్డి సాయిబాబా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 110 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించిన తిరుపతి శ్రీ వెంకటేశ్వర అరవింద్ కంటి ఆసుపత్రి వైద్యులు 38 మందిని కంటి శస్త్ర చికిత్సలకు ఎంపిక చేశారు. వైద్య సిబ్బంది పవిత్ర, వాసవి, దిలీప్, రమణయ్య, ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రత ముఖ్యం

నిమ్మనపల్లె : పరిసరాల శుభ్రత ముఖ్యమని ఎంపీడీఓ రమేష్‌బాబు అన్నారు. మండలంలోని రెడ్డివారిపల్లె పంచాయతీలోని డంపింగ్ యార్డును గురువారం ఎంపీడీఓ రమేష్‌బాబు తనిఖీ చేశారు. డంపింగ్‌యార్డు చుట్టూ ఉన్న ముళ్లపొదలు తొలగించాలని ఉపాధిహామీ సిబ్బందిని ఆదేశించారు. అనంతరం చలిమామిడి హరిజనవాడలో పీ–4 సర్వేలో భాగంగా నీడ్స్ అసైన్‌మెంట్ సర్వేను తనిఖీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

బాలల ఆరోగ్యం దేశానికి సౌభాగ్యం

పీలేరు : బాలల ఆరోగ్యం దేశానికి సౌభాగ్యమని ఎంపీడీవో శివశంకరయ్య అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి టాస్క్‌ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ నెల 12న నిర్వహించనున్న 1 నుంచి 19 సంవత్సరాల పిల్లలకు 400 అల్బెండజోల్ 400 ఎంజీ మాత్ర పంపిణీ పోస్టర్లు ఆవిష్కరించారు. అల్బెండజోల్ మాత్రల పంపిణీ జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ రాధ, మాధవి, సీహెచ్‌వో సరస్వతి, డిప్యూటీ హెచ్‌ఈవో కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

పశువుల లారీ పట్టివేత

మదనపల్లె రూరల్ : పశువులు తరలిస్తున్న ఓ మినీలారీని పట్టణానికి చెందిన కొందరు వ్యక్తులు బైపాస్‌రోడ్డులోని ఆర్టీఏ కార్యాలయ సమీపంలో స్థానికులు పట్టుకున్నారు. వారిని విచారించగా గోరంట్ల సంతలో కొనుగోలు చేసి తమిళనాడుకు తరలిస్తున్నట్లు తెలిపారు. దీంతో పశువుల లారీని తాలూకా పోలీస్‌స్టేషన్‌కు తరలించి పోలీసులకు అప్పగించారు. వాటిలో ఒక ఆవు, రెండు ఎద్దులు, మూడు దూడలు ఉన్నాయి. తరలిస్తున్న వారిని విచారించిన పోలీసులు పశువులు తరలించేందుకు తమిళనాడు వ్యక్తి వద్ద సరైన ధ్రువపత్రాలు ఉన్నాయని, మినీ లారీని అడ్డగించిన వ్యక్తులు నగదు డిమాండ్ చేశారని, వారిపై కేసు నమోదు చేస్తున్నట్లు తెలుస్తోంది.

సన్మానం

పీలేరురూరల్ : పీలేరు పట్టణానికి చెందిన షేక్ షాకీర్‌కు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మైనారిటీ విభాగం సంయుక్త కార్యదర్శిగా కేంద్ర పార్టీ కార్యాలయం నుంచి ఉత్తర్వులు అందడంతో గురువారం స్థానిక పీఎల్ఆర్ అపార్ట్‌మెంట్‌లో వైఎస్సార్‌సీపీ యూత్ నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ బలోపేతానికి నావంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఆనంద్, మునీర్, దావూద్, రియాజ్, మస్తాన్, సునీల్‌రెడ్డి, కరీం తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులకు ఆశీర్వాదం

పీలేరు : మండలంలోని జాండ్ల పంచాయతీ గుట్టకిందపల్లెకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు లేట్ జనార్దన్‌రెడ్డి, సుజన కుమారుడు గుర్రం దీక్షిత్‌రెడ్డికితో సదుంకు చెందిన లోకనాథరెడ్డి కుమార్తె లావణ్యకు స్థానిక ఎంఎస్ఆర్ గార్డెన్స్‌లో వివాహం జరిగింది. ఈ వివాహానికి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ఆశీర్వదించారు. పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి, హరీష్‌రెడ్డి, చక్రధర్, లోకనాథరెడ్డి, ధర్మారెడ్డి, ఆనంద్, కాలనీ చిన్న, భువనేశ్వర్‌రెడ్డి, వినోద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కళాశాల క్రీడామైదానాన్ని కాపాడండి

తంబళ్లపల్లె : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానాన్ని ఆక్రమణ నుంచి కాపాడాలని స్థానికులు కోరారు. ఈ విషయమై గురువారం తహసీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చారు. స్థానికులు కొందరు క్రీడాస్థలాన్ని అవసరాల కోసం ఆక్రమించుకున్నారని ఆరోపించారు. అధికారులు స్థలాన్ని సర్వేచేసి ఆక్రమణలు తొలగించాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో చంద్రశేఖర్, రామాంజులు, శీన, ఐసులకిట్ట, రెడ్డెప్పలు ఉన్నారు.

కూటమి పాలనలో అభివృద్ధి తిరోగమనం

మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి



బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ క్యూఆర్ కోడ్ స్టిక్కర్లు ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే చింతల, నాయకులు

కేవీపల్లె : కూటమి ప్రభుత్వ పాలనలో అభివృద్ధి తిరోగమన దిశగా వెళ్తోందని మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని వగళ్ల కరీమా ఫంక్షన్ హాల్‌లో బాబు ష్యూరిటీ... మోసం గ్యారంటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన 14 నెలల కాలంలోనే సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో సంక్షేమ ఫలాలు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ అయ్యేవని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి ఇంటికి ఆర్థిక భరోసా కల్పించారని గుర్తు చేశారు. అయితే నేడు కూటమి ప్రభుత్వం అందుకు భిన్నంగా ప్రజలకు రిక్తహస్తం చూపుతోందని తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వ తీరుపై ప్రజలు వ్యతిరేకతతో ఉన్నారని తెలిపారు. సంక్షేమాన్ని గాలికి వదిలి అక్రమ కేసులు పెట్టడానికి ప్రాధాన్యత ఇవ్వడం చంద్రబాబు నీతిమాలిన చర్యలకు నిదర్శనమని విమర్శించారు. రెడ్ బుక్ రాజ్యాంగాన్ని ప్రజలు చీదరించుకుంటున్నారని తెలిపారు. ఆరు నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలు రానున్నాయని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు కలసి కట్టుగా పని చేస్తే అత్యుత్తమ ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. అనంతరం బాబు ష్యూరిటీ.. మోసం గ్యారంటీపై క్యూ ఆర్ కోడ్ స్టిక్కర్లు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో హరీష్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ వెంకటరమణారెడ్డి, ఎంపీపీ ఈశ్వరమ్మ, జెడ్పీటీసీ గజ్జెల శృతి, నాయకులు గజ్జెల శీన్‌రెడ్డి, దినేష్‌రెడ్డి, పి. ద్వారకనాథరెడ్డి, దిగవగళ్ల శీనురెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, సి.కె. యర్రమరెడ్డి, కోర్టు సుబ్బారెడ్డి, రత్నాకర్‌రెడ్డి, రెడ్డెప్పరెడ్డి, రవిచంద్రారెడ్డి, ఆనందరెడ్డి, ప్రదీపరెడ్డి, దాబాబాబు, పెద్దసిద్దయ్య, శ్రీకాంత్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, రాస్ మల్లికార్జునరెడ్డి, రామకొండారెడ్డి, కేశవరెడ్డి, శ్రీనాథరెడ్డి, నాగేశ్వర, వెంకటసిద్దులు, సిరినాయుడు, యల్లయ్య, రవికుమార్‌రెడ్డి, నాగ, గౌస్, హర్షవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

నేతన్నలను ఆదుకున్న వైఎస్సార్‌సీపీ

మదనపల్లె రూరల్ : కోవిడ్ వంటి కష్టకాలంలోనూ చేనేత కుటుంబాలకు నేతన్న నేస్తం, ప్రత్యేకంగా కోవిడ్ సాయం అందించి నేతన్నలను ఆదుకున్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్‌సీపీనేనని నియోజకవర్గ సమన్వయకర్త నిసార్ అహ్మద్ అన్నారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా అన్నమయ్యజిల్లా వైఎస్సార్ సీపీ చేనేత విభాగం అధ్యక్షులు శీలం రమేష్ ఆధ్వర్యంలో నేతన్నలను సన్మానించారు. మగ్గానికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిసార్ అహ్మద్ మాట్లాడుతూ వ్యవసాయరంగం తర్వాత పెద్దసంఖ్యలో ఉపాధిరంగంగా పేరుమోసింది చేనేత రంగమేనన్నారు. చేనేత కార్మికులకు రాష్ట్ర చరిత్రలో మరే ముఖ్యమంత్రి చేయని విధంగా ఏడాదికి రూ.24వేల చొప్పున ఐదేళ్లలో రూ.1.20 లక్షలు నేతన్న నేస్తం పథకం ద్వారా అందించిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. అంతేకాకుండా కరోనా వంటి కష్టకాలంలోనూ చెప్పిన మాట ప్రకారం ఆర్థిక సహాయాన్ని అందించి విశ్వసనీయత నిలుపుకున్నారన్నారు. మగ్గం కలిగిన ప్రతి చేనేత కుటుంబానికి ఉచిత విద్యుత్ అందిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన చంద్రబాబు, అధికారంలోకి వచ్చిన 14 నెలల తర్వాత పథకాన్ని ప్రారంభిస్తూ.. లబ్ధిదారుల సంఖ్యను గణనీయంగా తగ్గించేశారన్నారు. చేనేత వస్త్రాలపై జీఎస్టీ రీయింబర్స్‌మెంట్ చేస్తానంటూ చంద్రబాబు ఇచ్చిన హామీ ఇప్పటివరకు నెరవేరలేదన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో నేతన్న నేస్తం పథకం ద్వారా మొత్తం రూ.982.98 కోట్లు ఆర్థికసాయం అందించి దేశంలోనే వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఆదర్శంగా నిలిచిందన్నారు. కూటమిప్రభుత్వంలో నేతన్న నేస్తం తొలగించడం ద్వారా చేనేత కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. 2029లో జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని, తిరిగి నేతన్నల జీవితాల్లో వెలుగులు వస్తాయని భరోసా కల్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు మునిశేఖర్, దండు రామాంజులు, కౌన్సిలర్ శివయ్య, బొమ్మిశెట్టి మధు, ఎంపీటీసీ నీరుగట్టి మేరీ, శారదారెడ్డి, వినుతాభాయి, బీరంగి రేవతి, నాగమణి, డి.మహేష్, చరణ్, మల్లికార్జునరెడ్డి, కొత్తపల్లె మహేష్, వెంకటరమణ, నారాయణ, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.



చేనేత కార్మికులను సన్మానించిన వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త నిసార్‌అహ్మద్

IN THE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (SENIOR DIVISION) MADANAPALLE
I.A.No.195 / 2024
O.S.No. 394 / 2011

Petitioners/
Plaintiffs: **Sunduru Susheelamma and others**
- Versus -
Respondents/
Defendants: **Korra Prakash and others**

NOTICE TO THE PRO-RESPONDENT NO.9

K. Sujani W/o P.Lokesh, residing at Flat No.315, B-Block, 3rd Floor, Suja Elison Apartments, Mudura Nagar, Nijampet, Hyderabad, Telangana State.
Madam,

Please take notice that the Petitioners/ plaintiffs have filed the above suit seeking for declaration of their right and title in respect of the suit schedule property against you. The above suit is posted to 19.08.2025 for your appearance at 10.30 A.M. Hence you can appear either personally or through your counsel and file your objections if any, before the court failing which the matter will be decided exparte against you.

// By order of the Court //
S.RAJENDRA, B.A., LL.B.,
Advocate for Plaintiff,
Madanapalle, Annamayya Dist.

హామీలు అమలు చేయకుండా మోసం

- 'కూటమి' పాలనలో అభివృద్ధి శూన్యం
- ఎంపీపీ మహమూద్, వైస్ ఎంపీపీ శోభా శంకర్



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

పెద్దతిప్పసముద్రం : ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసానికి పాల్పడుతున్న కూటమి ప్రభుత్వం పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని ఎంపీపీ మహమూద్, వైస్ ఎంపీపీ పట్టెరిక శోభా శంకర్ అన్నారు. బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని వైఎస్సార్‌సీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు మండలంలోని నవాబుకోట, టి. సదుం పంచాయతీల్లో పర్యటించారు. జగనన్న ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చారని, కూటమి నాయకులు సూపర్ సిక్స్ పథకాల పేరుతో నిలువునా ముంచారని ప్రజలు అభిప్రాయపడుతున్నారని పేర్కొన్నారు. నాయకులు మాట్లాడుతూ మళ్లీ రాజన్న కలలుగన్న సువర్ణ, సుభిక్ష పరిపాలన రావాలంటే మీరంతా జగనన్నను ఆదరించాలని కోరారు. అనంతరం నాయకులు ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డికి బెయిల్ రావాలని, మచ్చలేని నాయకునిపై కూటమి నాయకులు చేసిన కుట్రలు భగ్నం కావాలని ఆకాంక్షిస్తూ టి. సదుం పాపాఘ్నినది ఒడ్డు వెలసిన పార్వతీ సమేత సంగమేశ్వర స్వామి ఆలయం ఎదుట 116 టెంకాయలు కొట్టారు. అనంతరం కూటమి ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ ముద్రించిన కరపత్రాలను ఆవిష్కించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంజునాథ్‌రెడ్డి, పీఎస్ మధు, నవీన్, సీవీ రమణ, పాకపట్ల మధు, గిరీస్వామి, బాబురెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, బయారెడ్డి, శ్రీనివాసులు, దండుశీనా, గిరీ, ఓబులేసు, మినీ శంకర్, శ్రీనివాసులురెడ్డి, రొడ్డా శివారెడ్డి,అంజి, రాజారెడ్డి పాల్గొన్నారు.

ప్రతి ఉద్యోగికీ బదిలీ సర్వసాధారణం



సబ్ కలెక్టర్ మేఘస్వరూప్‌ను సన్మానిస్తున్న డీఎస్పీ కే.మహేంద్ర, సీఐలు

మదనపల్లె రూరల్ : ప్రతి ఉద్యోగికీ బదిలీ సర్వసాధారణమని డీఎస్పీ మహేంద్ర పేర్కొన్నారు. బదిలీపై వెళుతున్న సబ్ కలెక్టర్ మేఘస్వరూప్‌ను గురువారం డీఎస్పీ మహేంద్ర పోలీస్ సిబ్బందితో మర్యాదపూర్వకంగా కలసి సన్మానించారు. అలాగే అన్నమయ్య జిల్లా రెవెన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బాబ్జీ ఆధ్వర్యంలో డీఏఓ నిర్మలాదేవి, రెవెన్యూ, సబ్ కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది సబ్ కలెక్టర్ మేఘస్వరూప్‌ను సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఇండోనేషియాలో ఈనెల 15వ తేదీన జరిగే అంతర్జాతీయ ఉడ్‌బాల్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు కె.కెన్నెత్, పి.సతీష్‌కు అన్నమయ్య జిల్లా రెవెన్యూ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.లక్ష చెక్కును సబ్ కలెక్టర్ మేఘస్వరూప్ చేతుల మీదుగా వారికి అందజేశారు. కార్యక్రమంలో సీఐలు సత్యనారాయణ, కళా వెంకటరమణ, రామచంద్ర, ఎస్ఐ అన్సర్‌బాషా, రెవెన్యూ సిబ్బంది శేషయ్య, రాజేష్, ఇమ్రాన్, సాయి, వీఆర్వో నాగేశ్వరరావు పాల్గొన్నారు.

తల్లి పాలు బిడ్డకు సంజీవిని

కురబలకోట : తల్లి పాలు బిడ్డకు సంజీవిని వంటి అని ఐసీడీఎస్ సీడీపీఓ సుజాత అన్నారు. గురువారం అంగళ్లు గ్రామం మొలకవారిపల్లెలో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లీ బిడ్డల మానసిక అనుబంధానికి తల్లిపాలు ఆధారంగా నిలుస్తాయన్నారు. తల్లి, బిడ్డకు తాపే పాలు అద్భుతమైన అనుభూతిని ఇస్తుందని తెలిపారు తల్లి బిడ్డల ఆరోగ్యానికి సమతుల ఆహారం తీసుకోవాలని సూచించారు. అమ్మ ప్రేమ బిడ్డల జీవితాన్ని మలుస్తుందని పేర్కొన్నారు. సూపర్ వైజర్ చంద్ర కాంత, అప్పినపల్లె సుశీల, తస్లీమా తదితరులు పాల్గొన్నారు.

పీలేరు : తల్లిపాల సంస్కృతిని కాపాడే బాధ్యత ప్రతిఒక్కరిది అని పీలేరు ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. గురువారం తల్లిపాల వారోత్సవాల ముగింపు దినం పురస్కరించుకుని పవర్‌పాయింట్ సహకారంతో అవగాహన కల్పించారు. తల్లిపాలు – మాత శిశువుకు కలుగు ప్రయోజనాలు అంశంపై అవగాహన కల్పించారు. పుట్టిన గంటలోపు తల్లిపాల ఆవశ్యకత ప్రతి కాబోయే అమ్మ తెలుసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సరస్వతి, డాక్టర్ శివయ్య, డాక్టర్ చంద్రశేఖర్ నాయక్ పాల్గొన్నారు.

సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

పీలేరు రూరల్ : వివిధ సమస్యలపై తహసీల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రజలు, రైతుల సమస్యలు సత్వరమే పరిష్కరించాలని డీఆర్‌వో మధుసూదన్‌రావు అన్నారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులు పరిశీలించారు. వీఆర్వోల సమస్య ఉందని, త్వరలోనే వీఆర్వోల ఖాళీలను భర్తీ చేస్తామని తెలిపారు. స్పందనలో వచ్చిన అర్జీలు సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎం. శివకుమార్, డీటీ ప్రసాద్, ఆర్ఐ వెంకటేష్, ఏఎస్‌వో రెడ్డెప్పనాయుడు పాల్గొన్నారు.

తప్పుడు క్లెయిమ్స్ చేస్తే చర్యలు తప్పవు

మదనపల్లె రూరల్ : తప్పుడు క్లెయిమ్స్ దాఖలు చేసి మోసపూరితంగా పన్ను మినహాయింపులు పొందిన వారు కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆదాయపు పన్నుశాఖ అధికారి మహమ్మద్ ఫారుఖ్ తెలిపారు. గురువారం పట్టణంలోని శ్రీ జ్ఞానాంబిక డిగ్రీ కళాశాలలో ఇన్‌కంటాక్స్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో అవుట్‌రీచ్ ప్రోగ్రాం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఆదాయపు పన్నుశాఖ అధికారి మహమ్మద్ ఫారుఖ్, అడ్వాన్స్ టాక్స్ పేమెంట్, ఏఐఎస్, కాన్సీక్వెన్సెస్ ఆఫ్ ఫ్రాడ్యులెంట్ రీఫండ్, కాన్సీక్వెన్సెస్ ఆఫ్ నాన్–కంప్లియెన్స్ టు స్టాట్యుటరీ నోటీసెస్‌పై అవగాహన కల్పించారు. జ్ఞానాంబిక కరస్పాండెంట్ డాక్టర్.ఆర్.గురుప్రసాద్, ఐటీ ఇన్‌స్పెక్టర్ సూర్యబాబు, టాక్స్ బార్ అసోసియేషన్ సభ్యులు ప్రసాద్, చైతన్య, ట్రేడ్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.





రీసర్వే సమస్యలను పరిష్కరించండి



రీసర్వే సమస్యలను తహసీల్దార్‌కు వివరిస్తున్న రైతులు

బి.కొత్తకోట : మండలంలోని బయ్యప్పగారిపల్లె గ్రామంలో జరిగిన రీసర్వేలో రైతులకు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని రైతులు గురువారం తహసీల్దార్ బావాజాన్‌కు ఫిర్యాదు చేశారు. రీసర్వే సమయంలో రైతులకు ఎంత భూమి ఉందో, ఎంత నమోదు చేయాలో చేయకుండా అధిక విస్తీర్ణంలో నమోదు చేయడం, భూమి కొంత ఉన్నవారికి ఎకరాల కొద్ది భూములు ఉన్నట్టు నమోదు కావడంతో సమస్యలు ఎదుర్కొంటున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రీసర్వేలో కొందరికి సంబంధించిన భూములు పక్కాగా నమోదు కావడంపై అనుమానం వ్యక్తం చేస్తూ తహసీల్దార్ దృష్టికి తెచ్చారు. ఈ విషయంలో వెంటనే చర్యలు తీసుకోవాలని విన్నవించగా తానే స్వయంగా గ్రామంలో పర్యటించి సమస్యలను గుర్తించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని రైతులు హామీ ఇచ్చారు.

ఆలయ భూమిపై చర్యలు తీసుకోండి

చారిత్రాత్మక వైష్ణవాలయం బయటపడిన శీలంవారిపల్లె కోనాపురం భూమిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు గురువారం తహసీల్దార్ షేక్ బావాజాన్‌కు వినతిపత్రం అందించారు. 2019లో పోలం పనులు చేస్తుండగా మహాలక్ష్మి విగ్రహం బయటపడింది. అప్పట్లో గ్రామస్తులు భక్తశ్రద్ధలతో విగ్రహానికి పూజలు చేసి రేకుల షెడ్డు నిర్మించి అందులో విగ్రహాన్ని ప్రతిష్టించారు. విగ్రహం బయల్పడిన భూమిలో వైదుంబల రాజ్యంలో వైష్ణవాలయం నిర్మించినట్టు ఆనవాళ్లు, ఆధారాలు లభ్యం కావడంతో ఆ భూమి విషయంలో చర్యలు తీసుకోవాలని కోరారు. భూమికి సంబంధించి విషయాలను పరిశీలించి ఆలయ నిర్మాణం కోసం అప్పగించాలని కోరారు. దీనిపై పరిశీలించి చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ చెప్పారు.

మూడోసారి వేలం పాట వాయిదా



ఈఓఆర్డీని నిలదీస్తున్న ప్రజలు

పెద్దతిప్పసముద్రం : మండలంలోని రాపూరివాండ్లపల్లి గ్రామ సచివాలయంలో గురువారం జరిగిన రంగసముద్రం చేపల చెరువు వేలం పాట ముచ్చటగా మూడోసారి వాయిదా పడింది. వేలం పాటలను సజావుగా నిర్వహించేందుకు ములకలచెరువు సీఐ, పీటీఎం, ములకలచెరువు, తంబళ్లపల్లి ఎస్ఐలతో పాటు 15 మంది పోలీసు సిబ్బంది పహారా కాశారు. గతంలో రెండు సార్లు అధికారులు బహిరంగ వేలం జరగకుండా గత వేలంలో చెరువును దక్కించుకున్న భాగస్వాములకే రెన్యువల్ చేయాలని భావించినా అధికారులకు చుక్కెదురైంది. ఈ నేపథ్యంలో గురువారం చేపల వేలం పాటలు నిర్వహించేందుకు పంచాయతి కార్యదర్శి ఎర్ర మల్లయ్య నాయుడు ఉదయం 10 నుంచి 11 గంటలవరకు ఆశావహుల డిపాజిటర్ల సొమ్మును స్వీకరించారు. 11–30 గంటలకు ఈవోఆర్డీ ఘటనా స్థలానికి చేరుకోగా వేలం పాటలను రద్దు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. చెరువులో 20 శాతం నీళ్లు కూడా లేవని ఏ ప్రాతిపదికన వేలం నిర్వహిస్తారని, గతంలో వేలం పాటలు దక్కించుకున్న నిర్వాహకులు చేపలు పట్టుకునేందుకు చెరువులో విషపూరితమైన కెమికల్ పదార్థాలు వేసి నీటిని కలుషితం చేసినా ఎందుకు పట్టించుకోలేదని ఈవోఆర్డీని గ్రామస్తులు నిలదీశారు.

నిలదీసిన గ్రామస్తులు

ఈ ఏడాది వర్షాలు కూడా కురవలేదని, చెరువు నీటిపై ఆధారపడి వందలాది మంది రైతాంగ కుటుంబాలు జీవనం చేస్తున్నారని ప్రజల అవసరాలను గుర్తించి తక్షణం వేలం పాటలు రద్దు చేయాలని ఈవోఆర్డీని కోరారు. ఈ నెల 1వ తేదీన వేలం పాటలు నిర్వహించాలని భావించిన అధికారులు ఈ విషయాన్ని బహిర్గతం చేయకుండా వేలానికి రెండు రోజుల ముందు నామమాత్రంగా ఎలా చాటింపు వేస్తారని ప్రజలు సూటిగా ప్రశ్నించారు. ఇటు పాలకులు, అటు చెరువు సంఘం సభ్యులతో కలసి అధికారులు రెండు గ్రామాల ప్రజలతో కలసి సమావేశమై ప్రజాభీష్టం మేరకు బహిరంగ వేలం నిర్ణయం తీసుకోవాలని కోరారు. దీంతో అక్కడ ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఎట్టకేలకు ఈవోఆర్డీ మాట్లాడుతూ ప్రజాభీష్టం మేరకు వేలం పాటలను తాత్కాలికంగా రద్దు చేస్తున్నామని, ప్రజల అభిప్రాయాన్ని ఉన్నతాధికారులకు నివేదిక అందజేసి తదుపరి నిర్ణయం తీసుకుంటామని చెప్పడంతో సమస్య సద్దు మణిగింది.

నేటి బాలలే రేపటి సైంటిస్టులు



మాట్లాడుతున్న జిల్లా సైన్సు అధికారి ఓబుల్‌రెడ్డి

మదనపల్లె సిటీ : విద్యార్థి దశ నుంచి ఆసక్తిని పెంపొందించుకుని భవిష్యత్‌లో మంచి సైంటిస్టులు కావాలని జిల్లా సైన్స్ అధికారి ఓబుల్‌రెడ్డి ఆకాంక్షించారు. గురువారం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో డివిజన్ స్థాయి ఇన్‌స్పైర్ మానాక్ అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలల్లోని అన్వేషణాత్మక ఆలోచనలకు పదునుపెట్టాలని సైన్స్ ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలకు వారి మనసులో నుంచి పుట్టుకొచ్చిన అన్వేషణాత్మక ఆలోచనలను ప్రాజెక్టులుగా రూపొందించేందుకు ప్రోత్సహించాలన్నారు. కేంద్ర ప్రభుత్వ సాంకేతిక మండలి విభాగం, ఇన్నోవేషన్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఇన్‌స్పైర్ మానాక్ అవార్డుల కొరకు ఈ ప్రాజెక్టులను సమర్పించాలని పేర్కొన్నారు. 6–12 తరగతులు చదువుతున్న విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చుని తెలిపారు. అవార్డుకు ఎంపికైన ఒక్కొక్క విద్యార్థికి పదివేల రూపాయలు నగదు అందిస్తారని తెలిపారు. వీరికి జిల్లా, రాష్ట్ర ,జాతీయ స్థాయిలలో పోటీలు నిర్వహించి అత్యుత్తమ ప్రాజెక్టుకు మేథోసంపత్తి హక్కులు ఇస్తారన్నారు. ప్రతి పాఠశాల నుంచి విద్యార్థులను ప్రోత్సహించి ఇన్‌స్పైర్ అవార్డుల కొరకు సెప్టెంబర్ 15లోపు నామినేషన్లు సమర్పించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి, రిసోర్సుపర్సన్లు భాస్కరన్, లక్ష్మి నరసింహశాస్త్రి, వరప్రసాద్, భాస్కర్, సైన్సు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అధ్యాపకుల నిరసన

మదనపల్లె సిటీ : ప్రభుత్వ డిగ్రీ కాలేజీల అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీ, బీటీ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ అధ్యాపకులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు. జిల్లా ప్రభుత్వ అధ్యాపక సంఘం అధ్యక్షులు మోహన్‌వల్లి మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ అధ్యాపకులకు వెంటనే బదిలీలు చేపట్టాలని, కోర్టు ఉత్తర్వుల మీద ప్రభుత్వ కాలేజీలో పని చేస్తున్న అధ్యాపకులని వెంటనే తమ పేరెంట్ ఎయిడెడ్ కాలేజీలకు పంపిచే ప్రక్రియను ప్రారంభించాలన్నారు. అధ్యాపకులు గురుమూర్తి, మోహన్ బాబు, హజీరాఖానమ్, విష్ణుప్రియ, సూర్యశేఖర్‌రెడ్డి, శ్రీనివాసులు, సుబ్బరాయుడు,మలిగి రాఘవరెడ్డి, శ్రీదేవి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

రవీంద్రనాథ్ ఠాగూర్‌కు నివాళి

మదనపల్లె సిటీ: జాతీయగీత రచయిత రవీంద్రనాథ్ ఠాగూర్ వర్ధంతిని గురువారం కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీదేవి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ బీటీ కాలేజీలో నిర్వహించారు. ఠాగూర్ కాటేజీ వద్ద ఠాగూర్ విగ్రహానికి పూలమాలలు వసి నివాళులు అర్పించారు. అధ్యాపకులు మలిగి రాఘవరెడ్డి, శ్రీనివాసులు, చిన్నారెడ్డి, సీనియర్ అసిస్టెంట్ కరీమ్ తదితరులు పాల్గొన్నారు.

